ఆర్‌బిఐ/2005-06/296

డిజిబిఎ. జిఎడి. నం. హెచ్. 11303/45.01 .003/2005-06

పింఛను చెల్లింపులు చేస్తున్న అన్ని

బ్యాంకులకు (జాబితాలో చూపినవిధంగా),

ఆర్యా,

## పబ్లిక్ రంగ బ్యాంకుల ద్వారా పింఛను పంపిణీ-డియర్‌నెస్ రిలీఫ్ (డిఆర్) చెల్లింపు

ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటిస్తూ ఉన్న డియర్‌నెస్ రిలీఫ్/ఇతర భత్యాలను విడుదల చేయడంలో ఏజెన్సీ బ్యాంకులు జాప్యం చేస్తున్న విషయాన్ని ఫిర్యాదు చేస్తూ, పింఛనుదారుల నుండి అసంఖ్యాకంగా ఫిర్యాదు లేఖలను రిజర్వు బ్యాంకు అందుకుంటూ ఉంది.

2. ప్రభుత్వం డియర్‌నెస్ రిలీఫ్ (డిఆర్) మరియు ఇతర అలవెన్సులకు సంబంధించిన ఆదేశాల జారీకి, చెల్లింపుకు మధ్యన ఏర్పడే జాప్యాన్ని నివారించడానికి గాను, మాచే జారీ చేయబడిన సర్క్యులర్లు నం. డిజిబిఎ. జిఎడి నం. హెచ్-506/45.01.001/2002-03 మరియు డిజిబిఎ. జిఎడి. హెచ్. 177/45.01.003/2004-05 తేది. ఏప్రిల్ 12, 2003 మరియు సెప్టెంబరు 8, 2004లలో తెలియజేసిన విధంగా ఈ విషయానికి సంబంధించి, రిజర్వు బ్యాంకు యొక్క తదుపరి ఆదేశాలకై ఎదురు చూడకుండా ప్రభుత్వం పోస్టు/ఫాక్సు/ఇ-మెయిల్ ద్వారా పంపిన సదరు ఆదేశాల యొక్క ప్రతుల ఆధారంగా లేదా, సంబంధిత పింఛను చెల్లింపు అథారిటీల యొక్క వెబ్‌సైట్ సూచనల ఆధారంగా చర్యలు తీసుకోవాలని పింఛను చెల్లింపు బ్యాంకులకు సూచించడం జరిగింది.

3. పింఛను చెల్లింపు బ్యాంకులు ఈ విషయంలో జారీ చేయబడ్డ ప్రభుత్వాదేశాలకు సంబంధించిన ప్రతులను తక్షణమే పొందే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకొని, సదరు కాపీలను పింఛను చెల్లింపు శాఖలకు వారి పక్షాన చేపట్టవలసిన చర్యల నిమిత్తం పంపాలని మరో మారు విజ్ఞప్తి చేస్తున్నాము. దీని యొక్క ప్రధాన ఉద్దేశం, ప్రభుత్వం చే ప్రకటింపబడిన ప్రయోజనాలను, పింఛనుదారులు వారి యొక్క తదుపరి నెల పింఛనుతో కలిపి అందుకోగలిగి ఉండాలి అని. ఏజెన్సీ బ్యాంకుల యొక్క నియంత్రణ కార్యాలయాలు/ప్రధాన కార్యాలయాలు, ప్రభుత్వం కల్పించిన పింఛను ప్రయోజనాలను అర్హులైన పింఛనుదారులకు ఎప్పటికప్పుడు ఖచ్చితంగా పంపిణీ అయ్యేవిధంగా నిశితంగా పర్యవేక్షించాలి.

4. కేంద్ర ప్రభుత్వ సివిల్ మరియు రైల్వే పింఛనుదారులకు సంబంధించి, పింఛను చెల్లింపు బ్యాంకులు సంబంధిత పాసు పుస్తకంలోని మొదటి పేజీలో ఉన్న నామినేషన్ ఫారాలలో సూచించిన ప్రకారం, నామినీల పేర్లను పేర్కొనాలని మేము సూచించడం జరిగింది. పింఛనుదారులకు పింఛను పంపిణీ కోసం ఉద్దేశించిన పథకాలు, విధానాలను పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు విశ్వసనీయతతో అనుసరించవలసిందిగా సూచించడం జరిగింది.

5. పింఛను చెల్లింపు పథకాలు/నిబంధనల పట్ల, సిబ్బందికి సరైన అవగాహన ఏర్పరచడానికి వీలుగా, బ్యాంకు యొక్క శిక్షణ వ్యవస్థలు ఈ అంశాన్ని ఒక ప్రధానాంశంగా శిక్షణ కార్యక్రమాలలో చేర్చవచ్చు. పింఛను

నిబంధనల పట్ల పరిజ్ఞానం ఉండటం కూడా సిబ్బంది మరియు ఆఫీసర్ల సేవలను మూల్యాంకనం చేసే సందర్భంలో అదనపు అర్హత కింద పరిగణించవచ్చని కూడా మేము ప్రతిపాదించటం జరిగింది.

మీ విశ్వాసపాత్రుడు

(ఎం.టి.వర్ఘీస్)

జనరల్ మేనేజర్